నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
7 ఫిబ్రవరి 2024
పేజీలు 8







# స్పెషలిస్ట్ ఆఫీసర్ కొలువులు

## పీఎన్‌బీ, యూనియన్ బ్యాంకుల్లో 1631 ఖాళీలు



**పదోన్నతులు, ప్రశాంత వాతావరణం, అఫీషియల్ లైఫ్, ఆకర్షణీయమైన జీతభత్యాలు వీటన్నింటి సమాహారమే బ్యాంక్ జాబ్స్. డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉన్న వారి కోసం పీఎన్‌బీ, యూనియన్ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా..**

### పీఎన్‌బీలో 1025 ఖాళీలు

- పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ).. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 1025

**పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్

**విభాగాల వారీగా:** జేఎంజీ స్కేల్-1 ఆఫీసర్ క్రెడిట్- 1000 ఖాళీలు, ఎంఎంజీ స్కేల్-2 మేనేజర్ ఫారెక్స్- 15 ఖాళీలు, ఎంఎంజీ స్కేల్-2 మేనేజర్ సైబర్ సెక్యూరిటీ- 5, ఎంఎంజీ స్కేల్-3 సీనియర్ మేనేజర్ సైబర్ సెక్యూరిటీ- 5 ఖాళీలు ఉన్నాయి.

**అర్హతలు:** వేర్వేరు పోస్టులకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి. బీఈ/బీటెక్ లేదా ఎంఈ/ఎంటెక్, ఎంబీఏ, సీఏ, సీజీఏ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.

**వయస్సు:** 2024, జనవరి 1 నాటికి 21-28 ఏండ్ల మధ్య ఉండాలి. మేనేజర్ పోస్టులకు 25- 35, సీనియర్ మేనేజర్ పోస్టులకు 27-38 ఏండ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

**ఆన్‌లైన్ టెస్ట్**

- రీజనింగ్, ఇంగ్లిష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు
- మొత్తం ప్రశ్నలు 150, మొత్తం మార్కులు 200
- పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు

**నోట్:** ఆన్‌లైన్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారిని పర్సనల్ ఇంటర్వ్యూకు పిలుస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** ఫిబ్రవరి 25

**ఆన్‌లైన్ టెస్ట్ తేదీ:** మార్చి/ఏప్రిల్ 2024

**వెబ్‌సైట్:** https://www.pnbindia.in

### యూనియన్ బ్యాంక్‌లో..

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 606
- **పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్ (చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్-అప్లికేషన్ డెవలపర్, డీఎస్‌వో ఇంజినీర్, రిస్క్, క్వాలిటీ అస్యూరెన్స్, లా, క్రెడిట్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్ట్, టెక్నికల్ ఆఫీసర్, ఫారెక్స్)

**అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఎస్సీ/బీఈ, బీటెక్ లేదా ఎంసీఏ, ఎమ్మెస్సీ, సీఎంఏ/సీఎఫ్‌ఏ లేదా ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, అప్లికేషన్స్ స్క్రీనింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

**ఆన్‌లైన్ టెస్ట్ విధానం**

- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- మొత్తం 150 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 200 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/4 మార్కు కోత విధిస్తారు.

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 23
- **వెబ్‌సైట్:** https://www. unionbankofindia.co.in


కేశవపంతుల వేంకటేశ్వర శర్మ